
మినీకధ



# పాచిక

## 'ఇందూరమణి'

అక్కడ—

వేలంపాట సాగుతోంది.

ఆ జిల్లా...... జిల్లాలో ఉన్న చిన్నా...... పెద్దా వ్యాపారస్థులందరూ హాజరయ్యారు.

జనం...... జనం...... జనం......!

ఎటు చూసినా... ఎక్కడ చూసినా జనం.

అందరూ వ్యాపారస్థులే! వాళ్ళందరి చేతుల్లోనూ డబ్బు... డబ్బు!

అది దేవస్థానం వారి ఆఫీసు ఆవరణ.

వలయాకారంలో వున్న జనం మధ్య ఆఫీసు సూపరింటెండెంట్ కూర్చున్నాడు. ఆయనకి ఇరుప్రక్కలా బంట్రోతులు నిలుచున్నారు.

వ్యాపారస్థులందరూ ఉత్సుకత... ఉత్సాహాలతో నిలబడ్డారు.

కాలం నెమ్మది... నెమ్మదిగా నడుస్తోంది.

సూపరింటెండెంట్‌గారు లేచి నిలబడ్డారు.

"ముందుగా శ్రీ స్వామివారికి భక్తులు సమర్పించిన పశువుల వేలం వేస్తున్నాం. ఆ తర్వాత కొండపైన స్వామివారి సన్నిధి దగ్గరనున్న దేవస్థానం కేంటీన్ వేలం జరుగుతుంది. చివరగా శ్రీ స్వామివారి దేవస్థానం ఆధీనంలో నున్న వాక వేలంవేస్తాం.

వేలంపాటలో పాల్గొ దలచిన వ్యాపారులందరూ మా దేవస్థానం నియమ నిబంధనలకు బద్ధులై వుండాలి. పాట ఖాయపర్చిన వెంటనే రెండు నెలల సొమ్ము ధరావత్తుగా కట్టడానికి సిద్ధపడి వుండాలి."

సూపర్నెంటుగారి మాట విని వినడంతో నాకు సంతోషం వేసింది. నాకు పశువులు అవసరం లేదు. హోటలూ అవసరంలేదు. వాక పాడాలని వచ్చాను.

వ్యాపారస్థులందరూ గుంపులు గుంపులుగా నిలబడి వున్నారు.

ఒక గుంపు దగ్గరకు వెళ్లాను.

"డియర్ ఫ్రెండ్స్! మీరు ఏం పాడాలని వచ్చారో తెలుసుకోవచ్చా!?" అడిగాను.

"ఏదైనా పాడేద్దామనే వచ్చాం. కానీ, మనకి ఎందులో బాగా కిడుతుందో ఆలోచిస్తున్నాం!" అన్నాడొకడు.

"లాభం ఎందులోనైనా వస్తుంది. కానీ, మనం పాటపాడేదాన్ని బట్టి వుంటుంది. మీకు అభ్యంతరం లేకపోతే రండి! అలా వెళ్ళి మాట్లాడుకుందాం!"

వాళ్లనందర్నీ ఓ మూలకు తీసుకువెళ్లాను.

"నేను చెప్పినట్టూ వింటే నాదో సలహా!" ఉపోద్ఘాతంగా అన్నాను.

"చెప్పండి!" అందరూ ఒక్కసారే అన్నారు.

"మీరందరూ ఒక్కటై 'పశువుల' మందని పాట పాడండి. నేనుగాని, మిగతా ఆ వ్యాపారులుగాని మీకు పోటీరారు. పోటీలేనప్పుడు మీకు లాభానికి ఢోకా వుండదుకదా!" అన్నాను.

"వాళ్లందరూ పోటీకి రారనడానికి గ్యారంటీ!" వాళ్ళ నాయకుడన్నాడు.

"నేనుంటాను. నేను వాళ్లనందర్నీ సంప్రదిస్తాను. ఒకే!"

వాళ్లని నా ఒప్పందానికి ఒప్పించి ఇంకో గుంపు దగ్గరకు వెళ్లాను.

ఆ గుంపునీ నా ఒప్పందంతో బంధించాను. వాళ్లందరూ దేవస్థానం కేంటీన్ పాడ్డానికి ఒప్పుకున్నారు. ఆ తర్వాత ఆ కేంటీన్ని వాళ్లల్లో వాళ్ళ మళ్లా వేలంపాట పెట్టుకొని ఎవరో ఒకరు ఖాయపర్చుకోవడానికి — ఆ లాభం వాళ్లందరూ సమంగా పంచుకోవడానికి ఒప్పించి ఒప్పందం కుదిర్చాను.

మిగతా చిన్న చిన్న చిల్లర వ్యాపారస్థుల్ని కూడా విడివిడిగా కలిసి తలో రెండు వందలూ, వంద రూపాయిలూ దారి ఖర్చుల క్రింద వుంచమని ఇచ్చి వేలంపాట ఆవరణ నుంచి తెలివిగా బైటకు పంపించేసాను. ఇప్పుడు... ఇక నాకు లైన్ క్లియర్.

నా పథకం పకడ్బందీగా నడుస్తోంది.

వాక పాటలో నాకు ఎవరూ పోటీ తగలరు. నాకు నచ్చినంతకు పాట పాడొచ్చు.

నా మనసు హాయిగా, ఆనందంగా, ప్రశాంతంగా వుంది.

పెళ్లయి కూడా వుద్యోగం, వ్యాపకం లేని దద్దమ్మలా ఇన్నాళ్లూ బలాదూర్‌గా తిరిగాడు తను.

పేపర్లో దేవస్థానం వారి ప్రకటన మాసాక వ్యాపారం చేయాలనిపించిరిది.

భార్య నగలు అమ్మి రంగంలోకి దిగాడు.

తన చదువుకి తగ్గ మెదడు వుండబట్టి తనకి దారి సుగమం అయింది.

పశువులపాట మా ప్లాన్ ప్రకారం మెదటి గ్రూప్ వాళ్ళ పాడారు. దేవస్థానం కేంటీన్ పాట కూడా రెండో గ్రూప్ వాళ్ళ పాడారు.

మళ్లా వాళ్లందరి మధ్యా కేంటీన్ పాటపెట్టి నేనే పెద్దగా వ్యవహరించాను. ఆ గ్రూప్ నాయకుడే కేంటీన్ ఖాయపరచుకొని లాభాన్ని అందరికీ సమానంగా పంచిపెట్టాడు.

వాక పాడి పాట సొమ్ములో ఆరో వంతు ధరావత్తుగా కట్టి నాపేర గుత్తాధిపత్యాన్ని ఖాయపరచుకున్నాను.

అసలు పాడాలని ఎందుకు అన్పించిందంటే—

ఆ వూర్లో మాబంధువు ఒకాయన వున్నాడు. అతని సలహా ప్రకారమే పై రెండింటి మీద మదుపు లేని వ్యాపారం... నష్ట... కష్టం లేని వ్యాపారం వాక అని తెలిసింది.

హోటల్‌కు రోజా పెట్టుబడి పెట్టాలి.

పశువులకైతే పెట్టిన పెట్టుబడి తిరిగి చేతికి లభిస్తుందన్న నమ్మకం వుండదు.

కానీ, వాక అలా కాదు.

వాక పాట సొమ్ము నెలనెలా దేవస్థానానికి దానిమీద రాబడి నుండే కట్టొచ్చు. ముందు అడ్వాన్సుగా రెండు నెలలది కట్టడానికి సొమ్ముంటే చాలు.

ఆ విషయాలన్నీ మా బంధువు చెప్పబట్టి తెలుసుకోగలిగాను.

శనివారం వాక నా హస్తగతం అవుతుంది.

శనివారమే వేలిమి రోజు కూడా.

ఆ రోజు—

నేనూ... మా ఆవిడ... మా బంధువు, వాళ్ల కుటుంబం అంతా జట్కాలో వాక బయలుదేరాం.

వాక నాలుగు మైళ్ల దూరంలో వుంది. దారి పొడుగునా యాత్రికులు తండోపతండాలుగా ఎటో వెళ్తున్నారు.

కొందరు మాలాగే జట్కాలమీద... కొందరు రిక్షాల మీద కొందరు, ఎడ్లబళ్ల మీద... మరి కొందరు నడిచి వెళ్తున్నారు.

"వీళ్లందరూ ఇటు వెళ్తున్నారెటు!" మా ఆవిడ కుతూహలాన్ని అణచుకోలేక మా బంధువుని అడిగింది.

## 'పంచ్' కవిత్వం

పంచెయ్యడం[1] కన్నా
పంచెయ్యడమే[2] ముఖ్యం
ఇంకా
పంకా కింద కూర్చుని
పన్చెయ్యడమే[3] నాకిష్టం
పన్ జాబ్ అంటే అభిమానం—
పన్నులతో పంటలు పండించవచ్చు

వివరణ:

1. పని చెయ్యడం
2. పంచ్ చెయ్యడం (కార్యాలయాలలో హాజరుపట్టీ బదులుగా 'కార్డ్' పంచ్ చెయ్యడం)
3. పన్ చెయ్యడం

—'ప్రభాకర పండిట్'

"అంతా ఆ వాక్కే!" అతనన్నాడు.

నాకూ ఆశ్చర్యమేసింది.

"అవునూ! ఇంతకీ వాక సుందర ప్రదేశం కాదా? పార్కు లాంటిది కాదా?!" అన్నాను.

"కాదు". ముక్తసరిగా అని అతనన్నాడు.

"వాక కాల భైరవుడి నిలయం. అదిగదిగో! కన్పిస్తోందే! ఆ కొండల మధ్య స్వామి ఆలయం వుంది. ఆ దేవాలయ ప్రాంతం అంతా అడివి కదా! అందుకే వాకా అంటారు. ఆ ఆలయం కూడా దేవస్థానానికి సంబంధించినదే!

"దేవస్థానంవారు ఆ దేవాలయాన్ని నిర్వహించలేక ఇలా సంవత్సరానికి ఓ పర్యాయం వేలం వేస్తుంటారు. ఎవరు వేలంపాటలో ఈ దేవాలయ ఆధిపత్యాన్ని స్వాధీనం చేసుకుంటే వాళ్లే ఈ దేవుడి ఆదాయాన్ని అనుభవిస్తారు.

"ఈ భక్తులందరి ఆదరణే మీకు ఆదాయం. యాత్రికుల రద్దీయే మీకు లాభం. భక్తుల ముడుపులు — మొక్కు బడులుమనకి లాభాల మూటలు!"

మా బంధువు ఇంకా... ఇంకా... ఎన్నో విషయాలు... రహస్యాలు చెప్తున్నాడు.

నా తల గిర్రున తిరుగుతోంది.

మా ఆవిడ నోరు వెళ్లబెట్టింది.

"భగవంతుడి మీదా మన బిజినెస్సు!" మా ఆవిడ. నేనూ అప్రయత్నంగా అన్నాం.

●

